## బదిలీపై వెళుతున్న అధికారికి ఆత్మీయ సన్మానం



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జూలై 12 :** రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా సివిల్ విభాగం సూపరింటెండింగ్ ఇంజనీర్‌గా విధులు నిర్వహిస్తూ,కొత్తగూడెం కార్పోరేట్ ఏరియాకు బదిలీపై వెళ్తున్న పి.రాజేంద్ర ప్రసాద్‌ను అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు శనివారం వారి కార్యాలయంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏరియాలో విధేయతతో, అంకిత భావంతో వారు అందించిన సేవలు ప్రశంసనీయమన్నారు.ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ కె.యాదయ్య, ఎస్వోటుజియం బండి సత్యనారాయణ,ప్రాజెక్ట్ ఆఫీసర్ సి.హెచ్.వెంకటరమణ, సివిల్ డిజియం రాజేంద్ర కుమార్, పర్చేజ్ డిజియం పి.డి.సుధాకర్, సీనియర్ ఫైనాన్స్ ఆఫీసర్ శిరీష తదితరులు పాల్గొన్నారు.

## ఆధునిక మౌలిక సదుపాయాలతో పోలీస్ శాఖ మరింత పటిష్టం

భవనం కోసం రెవెన్యూశాఖ నుండి పోలీస్ శాఖకు కేటాయించిన స్థలంలో భూమి పూజ చేసుకోవడం జరిగిందన్నారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ ఏఎంసీ చైర్మెన్ రాములు నాయక్, సెస్ డైరెక్టర్ మల్లేశం యాదవ్ సి.ఐ శ్రీనివాస్, ఎస్.ఐ లు లక్ష్మణ్,రమాకాంత్, ఎల్లగౌడ్, రాహుల్ రెడ్డి , బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూత శ్రీనివాస్ గౌడ్ సద్ది లక్ష్మారెడ్డి , ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు హరిలాల్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు కొమ్మిరి శెట్టి తిరుపతి యూత్ నాయకులు తిరుపతి యాదవ్ , సంతోష్ నాయక్, ప్రజాప్రతినిధులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా ఆల్ ఇండియా చెస్ పోటీలు ప్రారంభం

అనూప్ కుమార్ మాట్లాడుతూ అందరి సహకారంతో కరీంనగర్ లో మూడవసారి ఆల్ ఇండియా స్థాయిలో పోటీలను నిర్వహించినట్లు తెలిపారు. ఉమ్మడి జిల్లాలో చెస్ క్రీడకు క్రేజీ తెచ్చేందుకే ప్రతి సంవత్సరం పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు సుమారు లక్ష రూపాయల పైగా నగదు పురస్కారాలను అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జీనియస్ చెస్ అకాడమీ వ్యవస్థాపకులు కంకటి కనకయ్య, కోఆర్డినేటర్ సృజన్ కుమార్, చీఫ్ ఆర్బిటర్ బొల్లం సంపత్, ఉష టేబుల్ టెన్నిస్ క్రీడా సంఘాల కార్యదర్శులు భార విద్యాసాగర్, దారం గౌతమ్ రెడ్డి, జిల్లా ప్రైవేట్ వ్యాయామ విద్య ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షులు శ్రీధర్ గౌడ్ లతోపాటు నూనె సాయి కృష్ణ, తాటిపల్లి సతీష్ బాబు, క్రీడాకారులు, తల్లిదండ్రులు , పీ ఈ టీ లు తదితరులు పాల్గొన్నారు.

## బిసిలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

చెబుతూ కాలం వెల్లదీస్తున్నారని, గతంలో 11 సార్లు మాజీ సీఎం కేసిఆర్ హాయంలో రైతుబంధు నిధులు రైతుల ఖా తాల్లో జమ చేశామని గుర్తు చేశారు. రాష్ట్రంలో రైతులు, ప్రజలు ఇబ్బందులుపడుతున్న ప్రభుత్వం ఎమి పట్టన్నట్లు వ్యవహరిస్తుందన్నారు. ఈ సమావేశంలో మాజీ మార్క్ ఫెడ్ చైర్మన్ లోక బాపురెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఓరుగంటి రమణరావు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా సాగిన ఫ్రెండ్లి పోలీస్ ప్రెస్ క్రికెట్ మ్యాచ్‌లు

**మొదటి పేజీ తరువాయి....** ఏ టీమ్ నిర్ణిత 10 ఓవర్లలో 77 పరుగులు చేయగా వేములవాడ ప్రెస్ జట్టు నిర్ణిత 10.ఓవర్లలో 73 పరుగులు చేయగా పోలీస్ ఏ టీమ్ 4 పరుగుల తేడాతో గెలుపొందడం జరిగింది.మొదటి ప్లేస్ పోలీస్ Aటీమ్.రెండవ ప్లేస్ వేములవాడ ప్రెస్ టీమ్.మూడవ ప్లేస్ సిరిసిల్ల ప్రెస్ టీమ్.అనంతరం జట్ల సభ్యులకు జిల్లా ఎస్పీ గారు బహమతులు అందించారు.ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... క్రీడలతో మానసిక ఉల్లాసం పెంపొందుతుందని నిత్యం బిజీగా ఉండే పోలీసులు, జర్నలిస్టులు కొంత సేపు ఆహ్లాదకరంగా గడిపారు అని అన్నారు. ప్రెస్, పోలీసుల మధ్య మంచి సస్సబంధాలు ఉండడానికి ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ నిర్వహించడం జరిగిందని. ప్రతి సంవత్సరం ఒక సారి ఈ విధంగా క్రికెట్ మ్యాచ్ నిర్వహించడం ద్వారా ప్రతి ఒక్కరికీ ఆటవిడుపుతో పాటు మంచి టీమ్ స్పిరిట్ వస్తుందని అభిప్రాయపడ్డారు.క్రికెట్ మ్యాచ్ ప్రారంభించే ముందు సిరిసిల్ల టీవీ నైన్ రిపోర్టర్ ప్రసాద్ ఇటీవల గుండెపోటుతో మరణించగా 2 నిమిషాలు మౌనం పాటించి నివాళులు అర్పించారు.ఈకార్యక్రమంలో పోలీస్ అధికారులు,పాత్రికేయులు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నిజమైన లబ్ధిదారులకు ప్రజాప్రభుత్వంలో ఇందిరమ్మ ఇండ్లు





**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూలై 12 :** నిజమైన లబ్ధిదారులకు పూర్తిస్థాయిలో న్యాయం చేస్తామని పెద్దపెల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు అన్నారు. శనివారం కాల్వశ్రీరాంపూర్ మండలంలోని మంగపేట, కునారం, గంగారం, పందిళ్ళ గ్రామాల్లో శనివారం రోజున 1 కోటి 87 లక్షల రూపాయల నిధులతో సీసీ రోడ్లు,డ్రైనేజీ లు మరియు ప్రభుత్వ పాఠశాలల ప్రహరీ గోడలు, ఇన్ ఫ్రాస్టక్చర్ ప్రత్యేక మరమ్మతుల నిర్మాణాలను మరియు పందిళ్ళ గ్రామంలో ప్రభుత్వ పాఠశాల సైన్స్ ల్యాబ్ నూతన భవనాన్ని ప్రారంభించిన తదుపరి ఆయా గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గులు పోసి ఇందిరమ్మ ఇల్లు మంజూరైన వారికి పట్టాలను అందజేసిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు. అనంతరం వన మహోత్సవంలో భాగంగా కునారం, గంగారం గ్రామాల్లో ఎమ్మెల్యే విజయరమణా రావు మొక్కలు నాటారు.ఈ సందర్భంగా గౌరవ ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత కేవలం సంవత్సర కాలంలోపే పది సంక్షేమ పథకాలు అమలు చేయడం జరిగింది అన్నారు. గత బిఆర్ఎస్ పాలనలో పది సంవత్సరాలు ఈ తెలంగాణ రాష్ట్రం ఎంతో వెనుకకు పోయిందని, ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదని, రైతులకు రుణమాఫీ చేయలేదని, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతుల వద్ద తరుగు పేరా దోపిడీ చేశారే తప్ప అభివృద్ధి ఎక్కడ జరిగిన దాఖలాలు లేవు అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినాక రెండు లక్షల లోపు రుణమాఫీ జరిగిందని అన్నారు. రుణమాఫీ విషయములో ఏమైనా అనుమానాలు ఉంటే మీ మీ గ్రామాల్లోని ముఖ్య కూడళ్లలో రుణమాఫీ రైతుల పేర్లు, ఎంత రుణమాఫీ జరిగిన విషయాన్ని గోడ ప్రతులు అంటించడం జరిగింది అన్నారు. రుణమాఫీ విషయములో గగ్గోలు పెట్టే ప్రతిపక్ష నాయకులు రుణమాఫీలో వారి పేర్లు ఉండడంతో ప్రస్తుతం నోరు మూసుకున్నారు అన్నారు. బిఆర్ఎస్ నాయకులైన బావా బామ్మర్దులు లేనివి కల్పించి ప్రజలు మభ్య పెట్టే పనిలో పడ్డారని వారి మాటలు ప్రజలు నమ్మేస్థితిలో లేరు అన్నారు. ఈ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చినాక సుమారు 10 సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్నాయి అన్నారు. గత బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు 10 సంవత్సరాలు విచ్చలవిడిగా కరెంటు బిల్లులు వెయ్యడంతో పాటు నిరుపేదలు బిల్లులు కట్టకుంటే వారు మీద కూడా కేసులు చేయడం జరిగింది అన్నారు. దళిత కాలనీలో బిల్లులు కట్టకుంటే జబర్దస్త్ గా కరెంటు వైర్లు తొలగించి కాలనీలనే చీకటిలో ఉంచారు అన్నారు. ఆరు నెలలు సంవత్సరమునకు ఒక్కసారి ఎసిడి అదనపు బిల్లులు వేసి ప్రజలను ఎంతో ఇబ్బంది పెట్టారు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో 200 యూనిట్ల ఉచిత కరెంటుతో ఏ గ్రామానికి వెళ్లిన సుమారు 95% గ్రామ ప్రజలకు కరెంటు బిల్లు రావడం లేదు అన్నారు. ఒక గుంట నుండి ఎన్న ఎకురాలైన సాగు చేసే ప్రతి రైతుకు ఎకరాకు ఆరు వేలు చొప్పున ఈ రాష్ట్రంలో 9,000 కోట్లు ప్రభుత్వం జమ చేసింది అన్నారు. గత ప్రభుత్వం సన్న వడ్లకు బోనస్ ఇస్తామని ప్రకటించి రైతులను మోసం చేసిందని రేవంత్ రెడ్డి ప్రభుత్వం క్వింటాలకు 500 బోనస్ మాట తప్పకుండా ప్రతి రైతు ఖాతాలో పడ్డాయి అన్నారు. గత వేసవి పంటకు త్వరలో బోనస్ పడుతుంది అన్నారు. మంగపేట గ్రామంలో లిఫ్ట్ మంజూరు చేయించి సాగునీటికి ఇబ్బంది రానీయ అన్నారు. కూనారం జాఫర్ ఖాన్ పేట రోడ్డు, కునారం పెద్దరాతుపల్లి బిటి రోడ్డు, జగదాంబ ఓర్రె పై పై బ్రిడ్జి, గంగారం నుంచి పందిళ్ళ వరకు డబుల్ రోడ్డు, పలు పనులకు నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వం ప్రజల సంక్షేమమే లక్ష్యంగా అహర్నిశలు పనిచేస్తుంది అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన వారు ప్రతి ఒక్కరు ఇల్లు నిర్మించుకోవాలని మంజూరు కాని నిరుపేదలకు కూడా ఇల్లు ఇవ్వడం జరుగుతుంది అన్నారు. గత పది సంవత్సరాలుగా రేషన్ కార్డులు రాక ప్రజలు ఇబ్బంది పడ్డారని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రేషన్ కార్డులు అర్హులైన అందరికీ ఇవ్వడం జరిగింది అన్నారు. సంవత్సర కాలంలోనే ఇన్ని సంక్షేమ పథకాలు గ్రామాల అభివృద్ధితో ముందుకు పోతున్న గ్రామాల ప్రజలు నన్ను ఆదరించి ఎమ్మెల్యేగా గెలిపించినట్లు నేను సూచించిన అభ్యర్థిని జడ్పిటిసి, ఎంపీటీసీ, సర్పంచ్, వార్డ్ మెంబర్ లలో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాజాన వేన సదయ్య, ఎండీ మునీర్, తులా మనోహర్ రావు,మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, స్థానిక తహసీల్దార్, ఎంపీడీవో పూర్ణచంద్రరావు, హౌసింగ్ డిఇ పరమాచారి, ఏ ఈ వసంత, ఎంపీ ఓ ఆరిఫ్, ఆయా గ్రామాల కార్యదర్శిలు, కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు లబ్ధిదారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పుట్ట మధూకర్ అనుచిత వ్యాఖ్యలు హాస్యాస్పదం

**మంథని టౌన్ (చురకలు):** ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు పై బీఆర్ఎస్ నాయకుడు పుట్ట మధుకార్ చేసిన అనుచిత వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయని తీవ్రంగా ఖండిస్తున్నామని కాంగ్రెస్ పార్టీనాయకులుఅన్నారు.శనివారం మంథని పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆయిలి ప్రసాద్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆయిలి ప్రసాద్ , ఒడ్నాల శ్రీనివాస్ , కొత్త శ్రీనివాస్, కొండ శంకర్, ఆకుల కిరణ్ ,బూడిద శంకర్, ఆరెల్లి కిరణ్ గౌడ్ మాట్లాడుతూ పుట్ట మదూకర్ అనేవాడు ప్రజల కోసం కాదు, తన రాజకీయ ఉనికికోసమే ఆరాటపడు తున్నాడని అన్నారు.మంత్రి శ్రీధర్ బాబు చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక ఎక్కడ నా రాజకీయ జీవితం గల్లంతవుతుందోననే భయంతో అర్ధరహిత ఆరోపణలు చేస్తున్నారని అన్నారు..ప్రజలకు ఉపయోగపడే మార్గంలో వ్యవహరించాల్సిన బాధ్యత అతనిపై ఉంది. కానీ ఆయనకు అభివృద్ధిపై లేశమాత్రమైన ఆసక్తి లేదని మండిపడ్డారు. ఇటీవల రామగిరి మండలంలోని నాగపెల్లి గ్రామంలో చోటు చేసుకున్న ప్రేమవివాహ జంట ఘటనలో బీఆర్ఎస్ నాయకుడు పోలీసులతో దురుసుగా ప్రవర్తించిన విషయాన్ని రాజకీయంగా వాడుకుంటూ మంత్రి శ్రీధర్ బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీనుబాబులపై నిందలు వేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ఒకప్పుడు నువ్వు ఎంపీపీ, జెడ్పీ చైర్మన్‌గా ఉన్నావు రాజ్యాంగ విలువల పట్ల నీకు బాధ్యత ఉందా ప్రశ్నించారు.

# యూరిక్ యాసిడ్ని నివారించడం

**-ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ అనూప్ రావు**





**చురకలు ప్రతినిధి,కోరుట్ల, జూలై 12 :** యూరిక్ యాసిడ్ స్థాయి అధికంగా ఉండటం వల్ల గౌట్, కిడ్నీ సమస్యలు, హార్ట్ ఎటాక్ వంటి తీవ్రమైన ఆరోగ్య సమస్యలు కలగవచ్చని కోరుట్ల నర్సింగ్ హోమ్ ప్రముఖ వైద్య నిపుణులు సీనియర్ డాక్టర్ అనూప్ రావు తెలిపారు. ప్రజల్లో చాలామంది తెలియకుండానే ఆహార నియమాలు పాటించక, బయట ఫుడ్ తినడం వల్ల ఈ సమస్యలు తలెత్తుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

యూరిక్ యాసిడ్ నియంత్రణ కోసం ఆయన ఇచ్చిన సూచనలు

**ఆహార నియమాలు**

తగ్గించవలసిన పదార్థాలు (హై ప్యూరిన్ ఫుడ్స్) :మాంసం, మత్స్యం (సార్డిన్స్, ఆంకోవిస్), ఎండిన మాంసం, కాలిజ, కిడ్నీలు,పల్లీలు,బీన్స్, మష్రూములు.

**ఎక్కువగా తీసుకోవలసినవి**

గ్రీన్ లీఫీ వెజిటబుల్స్, కొద్దిగా పాల ఉత్పత్తులు, రోజుకు కనీసం 3-4 లీటర్ల నీరు త్రాగాలి. ఆల్కహాల్ మానేయండి. బీరు,వైన్ వంటి మద్యం యూరిక్ యాసిడ్ను అధికంగా పెంచుతుంది. పూర్తిగా మద్యం మానడం అత్యవసరం.

**బరువు తగ్గండి**

అధిక బరువు ఉన్నవారికి గౌట్ వచ్చే అవకాశాలు అధికం. బరువు తగ్గడం యూరిక్ యాసిడ్ స్థాయిని తగ్గించడంలో సహాయపడుతుంది.

**నియమిత వ్యాయామం**

ప్రతి రోజు కనీసం 30 నిమిషాల ఫిజికల్ యాక్టివిటీ (వాకింగ్, యోగా),ఇది స్ట్రెస్ను తగ్గించడంతోపాటు మెటబాలిజాన్ని మెరుగుపరుస్తుంది. వైద్యుల సలహా మేరకు మందులు వాడాలి, అలోప్యూరినాల్, ఫెబక్సోస్టాట్ వంటి మందులు డాక్టర్ సూచనతోనే వాడాలి. మలబద్ధకం, శరీర ఉబ్బుదల, గుండెల్లో భారంగా ఉండటం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే డాక్టర్ను సంప్రదించాలి. పరిశీలన అవసరం, యూరిక్ యాసిడ్ టెస్ట్ పిరియాడిక్గా చేయించుకోవాలి. నిర్దిష్ట ఆహారం + జీవనశైలి + వైద్య సలహా = యూరిక్ యాసిడ్కు సమగ్ర పరిష్కారం అని డాక్టర్ అనూప్ రావు స్పష్టం చేశారు

# స్థానిక సమరంలో విజయమే లక్ష్యంగా బిఆర్ఎస్ సమావేశాలు



**చురకలు, విలేఖరి,వెల్గటూర్, జులై 12 :** మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశాల మేరకు వెల్గటూర్ మండలం చెగ్యాం,తాళ్ల కొత్తపేట గ్రామాల్లో శనివారం బి ఆర్ ఎస్ కార్యకర్తల సమావేశం మండల పార్టీ ప్రధాన కార్యదర్శి జూపాక కుమార్ ఆధ్వర్యంలో నిర్వహిం చారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పనిచేయాలని,గతంలో బి ఆర్ ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి గురించి ప్రజల్లోకి తీసుకెళ్లాలని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలను అమలుచేయకుండా మోసం చేస్తున్న విషయాలను ఎండ గట్టాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మూగల సత్యం,పత్తిపాక వెంకటేష్, పెద్దూరి భరత్ కుమార్, కుశ నపల్లి రవి, పోడేటి రవి, అల్లం శంకరయ్య, రంగు భూమయ్య, ధ్యావన పెల్లి ఎల్లయ్య,ధ్యావన పెల్లి సుధాకర్, బద్దం రవీందర్ రెడ్డి, ధర్మాజీ లచ్చయ్య, ధర్మాజీ భీమయ్య, గూడ లచ్చయ్య, రంగు పున్నం, మామిడాల శేఖర్, గుండ పెద్ద లచ్చయ్య, కోల సత్తయ్య, గుమ్ముల మల్లేష్, గుండ రాజయ్య, రామిళ్ల సునీల్, చొప్పదండి సంతోష్, కూనమళ్ళలింగయ్య, కోల సతీష్,షేక్ దస్తగిరి,నరేష్, తిరుపతి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ పరామర్శ



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జులై 12 :** జగిత్యాల పట్టణానికి చెందిన రేవెల్ల రవీందర్ గౌడ్ ఇటీవలే ఇజ్రాయిల్ గుండెపోటుతో మృతి చెందగా వారి కుటుంబాన్ని శనివారం ఎమ్మెల్సీ ఎల్.రమణ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా మృతుని కుటుంబానికి తనవంతుగా రూ.10వేల ఆర్థిక సాయాన్ని అందించారు. ఆయన వెంట నాయకులు వొల్లెం మల్లేశం, దయాల మల్లారెడ్డి, వేణుమాధవ్ రెడ్డి, భాస్కర్, శేఖర్, శ్రీనివాస్, గంగాధర్, గణేష్, పవన్, శ్రీనివాస్, రవి, సత్యనారాయణ తదితరులున్నారు.

# భవిష్యత్తు సైబర్ నేరాల యుగం

**-ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

**-కోరుట్ల సీఐ సురేష్ బాబు**




**చురకలు ప్రతినిధి,కోరుట్ల, జూలై 12 :** భవిష్యత్తు సైబర్ నేరాల తోనే నిండి ఉంటుందని ప్రజలు అవగాహన తో జాగ్రత్తలతో ఉండాలి అని కోరుట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ బి. సురేష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో సైబర్ నేరాలు మరింత పెరిగే అవకాశం ఉందని, ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో తక్షణమే స్పందించాల్సిన అవసరం ఉందన్నారు. సైబర్ నేరాలకు గురైన వెంటనే 1930 నెంబర్కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని, గంటలోపు ఫిర్యాదు చేసినవారికి నష్టాన్ని తిరిగి రాబట్టే అవకాశం ఎక్కువగా ఉంటుందని వివరించారు. దీనిని “గోల్డెన్ అవర్”గా పేర్కొన్నారు. ఇప్పటికే ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్స్, లోన్ ఫ్రాడ్, ఏపీకే ఫైల్ మాల్వేర్, సోషల్ మీడియా మోసాలు, జాబ్ స్కామ్స్, డిజిటల్ అరెస్టు మోసాలు, లాటరీ/గిఫ్ట్ ఫ్రాడ్స్, క్రెడిట్ కార్డ్ మోసాలు వంటి ఎన్నో మోసాలు ప్రజలపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని పేర్కొన్నారు. పౌరులు వాట్సాప్, టెలిగ్రామ్ వంటి మాధ్యమాలలో వస్తున్న అనుమానాస్పద లింకులు, ఏపీకే ఫైల్స్ను డౌన్లోడ్ చేయరాదు అవి మొబైల్ను హ్యాక్ చేసే ప్రమాదం ఉందని తెలిపారు. ఇక ఇన్వెస్ట్మెంట్ స్కామ్స్ విషయంలో, అధిక లాభాల ఆశతో డబ్బులు పంపిస్తూ చివరికి మోసపోతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అంతే కాకుండా, ఇతరులకి ఓటిపి, బ్యాంక్ వివరాలు, డెబిట్/క్రెడిట్ కార్డు నంబర్లు ఇవ్వొద్దని, ఎటువంటి సందేహాస్పద సందేశాలు వచ్చినపుడు వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచించారు. ప్రజలంతా సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండటం ద్వారా తమ ఆర్థిక, వ్యక్తిగత భద్రతను కాపాడుకోవచ్చని సీఐ సురేష్ బాబు పేర్కొన్నారు.

# మాదాపూర్ కాలనీలో ప్రభుత్వ పాఠశాల మంజూరు

**-ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ కి కృతజ్ఞతలు**



చురకలు ప్రతినిధి,కోరుట్ల, జూలై 12 :

కోరుట్ల పట్టణ విస్తరణలో భాగంగా ఏర్పడిన 3వ వార్డు మాదాపూర్ కాలనీలో ప్రభుత్వ పాఠశాల మంజూరయ్యింది. కాలనీలో పాఠశాల లేక విద్యార్థులు పొరుగు గ్రామమైన మాదాపూర్ వెళ్ళాల్సిన పరిస్థితిని గమనించిన కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ విద్యార్థుల బాధను గుర్తించి శాశ్వత పరిష్కారంగా ప్రభుత్వ పాఠశాల మంజూరుకు కృషి చేశారు. ఈ స్కూల్ ఏర్పాటుకు సంబంధించి ఇటీవల ఆయన విద్యాశాఖ సెక్రటరీ నవీన్ నికోలస్ ఐఏఎస్ ని కలిసి కోరడం, వెంటనే స్పందన రావడం గమనార్హం. మాదాపూర్ కాలనీతో పాటు మారుతీ నగర్ లోనూ ప్రభుత్వ పాఠశాలలు మంజూరు కావడం ఎమ్మెల్యే దృఢ సంకల్పానికి నిదర్శనం. ఈ సందర్భంగా కోరుట్ల పట్టణ బీఆర్ఎస్ నాయకులు భూపెల్లి నాగేశ్ మాట్లాడుతూ విద్య విలువను గమనించి పాఠశాలలు మంజూరు చేయించిన ఎమ్మెల్యే విమర్శలకు అతీతులు. ఆయన అహర్నిశలు నియోజకవర్గ అభివృద్ధికే శ్రమిస్తున్నారు. విమర్శలు చేయడం కాదు అభివృద్ధి పని చూడాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రహీం పాషా, బింగి సంతోష్, కటుకం రవి, దువ్వ సత్యనారాయణ, ఇర్నాల రాజా రెడ్డి, అస్లాం తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు 42% శాతం రిజర్వేషన్లు హర్షనీయం

**-కాంగ్రెస్ పార్టీతోనే సామాజిక న్యాయం జరుగుతుందన్న కూన గోవర్ధన్**

**-దశాబ్దాలుగా సుదీర్ఘమైన డిమాండ్లను పరిష్కరిస్తూ సీఎం రేవంత్ రెడ్డి చరిత్రలో నిలిచిపోయే విధంగా నిర్ణయాలు**



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి, జూలై 12 :** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% శాతం రిజర్వేషన్లు హర్షనీయమని, కాంగ్రెస్ పార్టీతోనే సామాజిక న్యాయం జరుగుతుందని మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ అన్నారు. శనివారం టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు ఆదేశాల మేరకు బీసీలకు 42% రిజర్వేషన్లను అమలు చేసేందుకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ మిఠాయిలు తినిపించుకుని సంబురాలు చేశారు. సామాజిక న్యాయంతోనే అభివృద్ధి సాధ్యమని బలహీన వర్గాల హక్కుల కోసం బీసీలకు 42% శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామన్నారు. ఎన్నికల ప్రణాళికలో కామారెడ్డి డిక్లరేషన్ లో బలహీన వర్గాలకు 42% శాతం రిజర్వేషన్ తెర మీదకు తీసుకోవచ్చామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి కులగన చేపట్టి రాష్ట్రాన్ని దేశానికి ఆదర్శంగా నిలిపారని అన్నారు. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబ్ పాషా,కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్రప్రధాన కార్యదర్శి అందె మారుతీ,కల్లెడ గంగాధర్,తోగిటి నాగరాజు,ఇప్పపల్లి గణేష్,మొగిలి రాజేందర్,బైండ్ల శ్రీకాంత్,ముద్దం ప్రశాంత్,కోరే రాజ్ కుమార్ కాంగ్రెస్ నాయకులు,కాంగ్రెస్ పార్టీ వివిధ అనుబంధ సంఘ నాయకులు ఉన్నారు.

# పరిసరాల పరిరక్షణకు ముందున్న పిల్లలు

**-కోరుట్లలో సీఐఓ ఆధ్వర్యంలో హరిత ర్యాలీ**



**చురకలు ప్రతినిధి,కోరుట్ల, జూలై 12 :** పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంచే ఉద్దేశ్యంతో మిషన్ ప్లాంటేషన్-1 మిలియన్ ట్రీస్ కార్యక్రమంలో భాగంగా చిల్డ్రన్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ (సిఐఓ) ఆధ్వర్యంలో ఓ వైవిధ్యమైన ప్లాంటేషన్ ర్యాలీని శనివారం కోరుట్ల పట్టణంలో నిర్వహించారు.ఈ ర్యాలీ ఒరియెంటల్ స్కూల్ నుంచీ ప్రారంభమై న్యూ బస్ స్టాండ్ వరకు కొనసాగింది.చిన్నారులు చేతుల్లో "చెట్లు నాటండి-భవిష్యత్ కాపాడండి", "గాలిని హరిత వనంగా మార్చుదాం" వంటి నినాదాలతో ప్లకార్డులు పట్టుకుని ఆకర్షణీయంగా ప్రజలను చైతన్యపరచే ప్రయత్నం చేశారు.ఈ కార్యక్రమంలో జమాతే ఇస్లామీ హింద్ కోరుట్ల అధ్యక్షులు ఇల్యాస్ అహ్మద్ ఖాన్, ఇస్లామిక్ జమాత్ ఉమెన్స్ వింగ్ యాక్టివ్ మెంబర్ షాహిన్ బేగం, మహమ్మద్ ఆరిఫ్ ఖాన్, డీసెంట్ మసూద్, పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత. ప్రతి ఒక్కరూ ఒక్కో మొక్క నాటి భూమిని రక్షిద్దాం. ఇవే మన భవిష్యత్తు కోసం పెట్టుబడులు అని ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ హరిత ర్యాలీ ద్వారా జూన్ 25 నుంచి జూలై 25 వరకు కొనసాగనున్న మిషన్ ప్లాంటేషన్ ఉద్యమానికి మరింత మద్దతు లభిస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.చిన్నారుల చొరవ, సామాజిక బాధ్యత ప్రజల్లో మార్పు తీసుకురావడానికి ఓ మంచి ఉదాహరణ ఇది.

# బీసీ రిజర్వేషన్ బిల్లుపై కోరుట్లలో సంబరాలు

**-అంబేద్కర్ విగ్రహం వద్ద పాలాభిషేకం**
**-కాంగ్రెస్‌తోనే సామాజిక న్యాయం సాధ్యం : జువ్వాడి నర్సింగరావు**



**చురకలు ప్రతినిధి కోరుట్ల, జూలై 12 :** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లు కేబినెట్ ఆమోదం పొందిన సందర్భంగా కోరుట్ల పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సంబరాలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమం కొత్త బస్టాండ్ వద్ద ఉన్న డా. బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించబడింది.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు.అనంతరం సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, సీఎం రేవంత్ రెడ్డి, బట్టి విక్రమార్క, మహేష్ కుమార్ గౌడ్, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక న్యాయమే అభివృద్ధికి బలమైన పునాది. బీసీలకు 42% రిజర్వేషన్ల బిల్లు మంత్రి మండలిలో ఆమోదం పొందడం చారిత్రాత్మకం. ఇది కేవలం కాంగ్రెస్ పార్టీ చేతికే సాధ్యమైంది అన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ లో ఇచ్చిన హామీని నెరవేర్చినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్,మంత్రి పొన్నం ప్రభాకర్,మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇప్పటికే అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను గుర్తు చేస్తూ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం 200 యూనిట్ల ఉచిత విద్యుత్ రూ. 500కే గ్యాస్ సిలిండర్ రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ 9 రోజుల్లో 9 కోట్ల రైతుబంధు నిధులు విడుదల 21,000 కోట్ల రైతు రుణ మాఫీ 3500 ఇందిరమ్మ ఇండ్లకు ప్రొసిడింగులు మంజూరు వంటివి జనహితానికి జరిగిన చర్యలుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, మండల అధ్యక్షుడు కొంతం రాజం, బీసీ సెల్ అధ్యక్షుడు గడ్డం వెంకటేష్ గౌడ్, ఇతర నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.స్థానిక సంస్థలఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పని చేయాలని జువ్వాడి నర్సింగరావు పిలుపునిచ్చారు.



# ప్రైవేట్ ఆస్పత్రుల్లో విస్తృత తనిఖీలు నిర్వహించిన జిల్లా వైద్యాధికారి

**-సీఎంఆర్ఎఫ్ బిల్లుల రికార్డుల పరిశీలన**




**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూలై 12 :** గోదావరిఖని పట్టణంలోని ప్రైవేట్ ఆస్పత్రిలో శనివారం రోజున పెద్దపెల్లి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ప్రసన్నకుమారి తనిఖీలు నిర్వహించారు. పట్టణంలోని ప్రధాన ప్రైవేట్ ఆస్పత్రులు అన్నీ కూడా ఆమె తనిఖీ చేశారు. గోదావరిఖని పట్టణంలోని ప్రధాన ఆసుపత్రులలో చికిత్స పొంది ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం (సీఎంఆర్ఎఫ్) దరఖాస్తు చేసుకున్న సదరు బాధితులకు సంబంధించి ఆసుపత్రులు రికార్డులను పరిశీలించేందుకు వివిధ ఆస్పత్రులను ఆమె సందర్శించారు. సీఎంఆర్ఎఫ్ బిల్లుల కోసం దరఖాస్తు చేసుకున్న సదరు ప్రైవేట్ ఆస్పత్రుల్లోని రికార్డులను అధికారి పరిశీలించారు. ప్రధాన ప్రైవేట్ ఆస్పత్రులలో సీఎంఆర్ఎఫ్ కోసం దరఖాస్తు చేసుకున్న బాధితుల వివరాలను తెలిపేందుకు కొన్ని ఆసుపత్రులు సుముఖత చూపలేదని తెలిసింది. మరొక ప్రైవేట్ ఆస్పత్రిలో సీఎం బిల్లుల రికార్డులను అడిగిన సంవత్సరానికి సంబంధించిన రికార్డులను చూపించాలని ఆసుపత్రి నిర్వాహకులను కోరినప్పటికీ చెప్పిన సంవత్సరం కాకుండా ఇతర సంవత్సరాలకు సంబంధించిన బిల్లుల రికార్డులను చూపిస్తున్నారని జిల్లా వైద్యాధికారి ప్రసన్నకుమారి తెలిపారు. పట్టణంలోని ప్రధాన ప్రైవేట్ ఆస్పత్రులలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి తనిఖీలు చేపట్టిన అంశం ఇక్కడ చర్చకు దారి తీసింది. సీఎంఆర్ఎఫ్ బిల్లులు పొందేందుకు దరఖాస్తు చేసిన రికార్డులు సక్రమంగా లేవని ఒకవేళ అధికారి పరిశీలనలో తేటతెల్లమైతే సదరు ఆసుపత్రులపై ఏ విధమైన చర్యలు ఉంటాయోనని.... పట్టణంలో ఆసక్తికరమైన చర్చ జరుగుతుంది.

## వైద్యుల అనుమతితో మాంసం విక్రయించాలి




**చురకలు విలేకరి,ధర్మపురి, జులై 12 :** ధర్మపురి పట్టణంలో మాంసం విక్రయాలు చేసేవారందరు పశు వైద్యాధికారి అనుమతి కచ్చితంగా తీసుకోవాలని ధర్మపురి పశు వైద్యాధికారి వేణుగోపాల్ తెలిపారు. శనివారం పట్టణంలో ని పలు మాంసం విక్రయ దుకాణాలు తనిఖీ చేశారు. మాంసం వ్యాపారులకు అధికారిక వాణిజ్య లైసెన్స్ లేకుండా విక్రస్తున్నట్లు గుర్తించామని మాంసం అమ్మకందారులందరూ తప్పనిసరిగా పశువైద్యుని అనుమతి తీసుకోవాలన్నారు. ధర్మపురిలో కొద్దిమంది మాత్రమే పశువైద్యుని అనుమతి తీసుకుంటున్నారు. గతంలో వ్యాపారులు వ్యాధికి గురైన జంతువుల మాంసం అమ్మేవారు ప్రస్తుతం వ్యాపారులు పశువైద్యుని అనుమతి తర్వాతే మటన్ అమ్ముతున్నారు. ఎవరైన అనుమతి లేకుండా జంతువులను వదించి మటన్ అమ్మినచో చట్ట రీత్యా చర్యలు తీసుకోబడుతాయని ధర్మపురి పశువైద్యులు దుంపల వేణుగోపాల్ హెచ్చరించారు. వినియోగదారులు ధృవీకరించబడిన మాంసాన్ని కొనుగోలు చేస్తుంటే వారు జూనోటిక్ వ్యాధుల నుండి తమను తాము రక్షించుకోవచ్చని డాక్టర్ సూచించారు.

## పిఆర్టియు ఆధ్వర్యంలో గోరింటాకు మహోత్సవం



**చురకలు విలేకరి, జగిత్యాల, జులై 12 :** జగిత్యాల పట్టణంలోని ఓల్డ్ హైస్కూల్లో శనివారం పిఆర్టియు టి ఎస్ రాష్ట్ర మహిళా అసోసియేట్ అధ్యక్షురాలు జమున ఆధ్వర్యంలో ఆషాడ మాస గోరింటాకు మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జగిత్యాల అర్బన్ మండల విద్యాధికారి చంద్రకళ మాట్లాడుతూ ఆషాడ మాసంలో గోరింటాకు పెట్టుకోవడం ఒక ఆచారమని, మహిళల సౌభాగ్యానికి ఆరోగ్యానికి సూచికగా భావిస్తారని, ఈ మాసంలో గోరింటాకు పెట్టుకోవడం వలన అందం పెరగడమే కాకుండా వేడిని తగ్గించి రక్త ప్రసరణను మెరుగుపరుస్తుందన్నారు. జగిత్యాల రూరల్ మండల విద్యాధికారి గాయత్రి మాట్లాడుతూ పురాణాల ప్రకారం గోరింటాకు పెట్టుకోవడం వల్ల.. సౌభాగ్యవంతురాలు అవుతుందని మరియు భర్తతో సంతోషంగా ఉంటుందని నమ్ముతారని, గోరింటాకు పెట్టుకోవడం ఒక సంప్రదాయం ఇది తరతరాలుగా వస్తున్న ఆచారమన్నారు. ఈ కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అనిత, వసంత రాణి, రాష్ట్ర మహిళా అసోసియేట్ అధ్యక్షురాలు శశికళ, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు వసంత, చందన, అనిత, రాష్ట్ర కార్యదర్శులు అనూజ, జిల్లా నాయకులు ప్రశాంతి, శ్రీదేవి, పద్మ, సరోజ, అర్చన, సునీత, శ్రీలత, మోహిని, మునీంద్ర, సువర్ణ, ప్రశాంత్, రేఖ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల పేరుతో ఇసుక అక్రమ రవాణా



**చురకలు ప్రతినిధి కరీంనగర్ జూలై 12 :** ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా ఇందిరమ్మ ఇళ్ల పేరుతో అక్రమ ఇసుక రవాణా చేస్తున్న మానుపాడు సమ్మయ్య శ్రీకాంత్ అక్కన్నపేట మండల వారి టిప్పర్ను ఆపి అనుమతి పత్రాలు ఇవ్వాలని అడగగా ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా యదేచ్ఛగా ఇసుక రవాణా చేస్తున్న వారిని పట్టుకుని స్టేషన్కు తరలించి కేసు బుక్ చేసినట్లు చిగురుమామిడి ఎస్ఐ ఆర్ సాయికృష్ణ తెలిపారు. ఎలాంటి అనుమతి పత్రాలు లేని వారు ఇసుక రవాణా చేస్తున్న వారిపై నిఘా నడుస్తుంది

# బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ జూలై 12 :** తెలంగాణలో బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజాపాలన ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకోవడంపై శనివారం తిమ్మాపూర్ లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కరీంనగర్-హైదరాబాద్ జాతీయ రహదారిపై పటాసులు కాల్చి స్వీట్లు పంచారు. అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకుడు, పార్లమెంట్ సభ్యుడు రాహుల్ గాంధీ, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఫ్లెక్సీలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా తిమ్మాపూర్



మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్ మాట్లాడుతూ ఎన్నికల ప్రచారానికి వచ్చిన సందర్భంగా రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో 42 శాతం రిజర్వేషను ఆర్డినెన్స్ ద్వారా సాకారం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు రావడం శుభ పరిణామమన్నారు. 42శాతం బీసీ రిజర్వేషన్ల అమలు నిర్ణయం చారిత్రాత్మకమైనదని,దీని వల్ల బీసీలకు పూర్తిస్థాయిలో న్యాయం జరుగుతుందన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అణగదొక్కబడ్డ బీసీలకు కాంగ్రెస్ పాలనలో న్యాయం దక్కిందన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు బీసీలకు పెంచిన రిజర్వేషన్లకు కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక తగ్గించి అన్యాయం చేసిన విషయాన్ని రమేశ్ గుర్తు చేశారు. బీసీలకు మద్దతుగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని చెప్పడానికి రిజర్వేషన్ల పెంపే నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎస్ఎల్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు సరిత,పార్టీ నాయకులు కుంట రాజేందర్ రెడ్డి, చింతల లక్ష్మారెడ్డి, కొత్త రాజిరెడ్డి, చెన్నబోయిన రవి, పొలు రాము, రమేష్, బుదారపు శ్రీనివాస్,బండారిపెల్లి లక్ష్మణ్, తమ్మనవేణి రమేష్, గుంటి మల్లేశం, గోదారి చిట్టిబాబు, గోదారి తిరుపతి, నగునూరి శ్రీనివాస్, మార్క నర్సయ్య, పెంట వినోద్ కుమార్ తోపాటు పార్టీ బీసీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పుట్ట మధుకర్ అనుచిత వ్యాఖ్యలు హాస్యాస్పదం

**- మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల.తిరుపతి యాదవ్**

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూలై 12 :** మంత్రి శ్రీధర్ బాబు పై బీఆర్ఎస్ నాయకుడు కమాన్ పూర్ మాజీ జెడ్పిటిసి పుట్ట మధుకర్ చేసిన అనుచిత వ్యాఖ్యలపై రామగిరి మండల కాంగ్రెస్ తీవ్రంగా స్పందించింది. శనివారం రామగిరి మండలంలోని శ్రీపాద ఐఎన్టీయూసి భవన్‌లో మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ పత్రికల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రొడ్డ బాపున్నా ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా తిరుపతి యాదవ్ మాట్లాడుతూ పుట్ట మధుకార్ అనేవాడు ప్రజల కోసం కాదు, తన రాజకీయ ఉనికికోసమే వ్యవహరిస్తున్నాడు. మంత్రి శ్రీధర్ బాబు



చేసిన అభివృద్ధిని ప్రశంసించడమే కాకుండా, ప్రజలకు ఉపయోగపడే మార్గంలో వ్యవహరించాల్సిన బాధ్యత అతనిపై ఉంది. కానీ ఆయనకు అభివృద్ధిపై లేశమాత్రమైన ఆసక్తి లేదు" అని మండిపడ్డారు. ఇటీవల రామగిరి మండలంలోని నాగపెల్లి గ్రామంలో చోటు చేసుకున్న ప్రేమవివాహ జంట ఘటనలో బీఆర్ఎస్ నాయకుడు పోలీసులతో దురుసుగా ప్రవర్తించిన విషయాన్ని రాజకీయంగా వాడుకుంటూ మంత్రి శ్రీధర్ బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీనుబాబులపై నిందలు వేయడాన్ని ఆయన ఖండించారు. "నీవు ఒకప్పుడు ఎంపీపీ, జెడ్పీ చైర్మన్‌గా ఉన్నావు కాబట్టి రాజ్యాంగ విలువల పట్ల నీకు బాధ్యత ఉండాలి. పోలీసులపై దురుసుగా ప్రవర్తించడం ఏ విధంగానూ సమర్థించదగినది కాదు. ప్రజల శాంతిని భద్రపరచాల్సిన బాధ్యత పోలీసులపై ఉంది" అని ఆయన తెలిపారు. గత పాలనలో బీఆర్ఎస్ నాయకుల తీరుతో గ్రామాల్లో అలజడి వాతావరణం నెలకొన్నదని, ఇప్పుడైతే కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో ప్రజలు శాంతియుతంగా జీవిస్తున్నారని గుర్తుచేశారు. ఇప్పుడు ఈ ప్రాంత ప్రజలు అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్నారు. శ్రీధర్ బాబు నాయకత్వం లేకుండా మీ రాజకీయ జీవితం నిలదొక్కుకోలేకపోతుంది. ఆయన పేరును జపించకపోతే మీ పబ్బం గడవదన్న విషయం మీకే తెలుసు" అంటూ తిరుపతి యాదవ్ ఎద్దేవా చేశారు. మరోసారి మంత్రి శ్రీధర్ బాబు పై టీపీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీనుబాబు లపై అసత్యపు ఆరోపణలు చేస్తే దానికి సమాధానం రెట్టింపులో ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ అనుబంధ సంఘాల ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# కృష్ణయ్య పోరాట ఫలితమే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు

**-కరీంనగర్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం మహిళ అధ్యక్షురాలు గుంటి సరూప**

**చురకలు ప్రతి నిధి,కరీంనగర్, జూలై, 12 :** బీసీల హక్కుల సాధనలో పోరాటం చేస్తూ అనేక విజయాలు సాధించి బీసీలకు ఉద్యోగ ఉపాధి రాజకీయ రంగాలలో 42% రిజర్వేషన్లు సాధనలో సఫలీకృతుడైన రాజ్యసభ సభ్యుడు జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య ను కరీంనగర్ జిల్లా బీసీ నాయకులు అభినందించారు శనివారం హైదరాబాదులోని బీసీ భవన్ లో ఆర్ కృష్ణయ్యను కలిసిన కరీంనగర్ జిల్లా జాతీయ బిసి మహిళా సంక్షేమ



సంఘం అధ్యక్షురాలు గుంటి సరూప ఆర్ కృష్ణయ్య ను శాలువతో సన్మానించారు. బీసీల హక్కుల సాధనలో పార్టీలతో సంబంధం లేకుండా ఆర్ కృష్ణయ్య ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి ఆర్డినెన్స్ ద్వారా రిజర్వేషన్లకు అవకాశం కల్పించడంపై ముఖ్యమంత్రి అభినందించిన తీరు హర్షనీయమని అన్నారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం తరఫున ఆర్ కృష్ణయ్య ముఖ్యమంత్రిని కలవడం మిగతా రాజకీయ పార్టీలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని అభినందించడం తప్పలేదని ఆమె అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలకు రాజకీయ ప్రాధాన్యత ఇవ్వడం శుభ పరిణామం అని ఆమె అన్నారు ఈ ఆర్డినెన్స్ లో కీలక పాత్ర పోషించిన బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ మా స్థానిక శాసనసభ్యులు మేడిపల్లి సత్యంలా కృషిని బిసి వర్గాలు మరచిపోరని ఆమె అన్నారు.

## మంత్రులకు ఘన సన్మానం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూలై 12 :** నూతనంగా మంత్రి పదవీ బాధ్యతలు చేపట్టిన అడ్లూరి లక్ష్మణ్ కుమార్, గడ్డం వివేక్ వెంకట స్వామి లను రెయిన్బో ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నీలారపు రజిత శనివారం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా మంత్రులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రెయిన్బో ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నీలారపు రజిత మాట్లాడుతూ కార్మిక శాఖ మంత్రిగా గడ్డం వివేక్ వెంకటస్వామి, సంక్షేమ శాఖ మంత్రిగా అడ్లూరి లక్ష్మణ్ కుమార్ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తారని, సంక్షేమ పథకాల అమలులో ముందుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. వివేక్, లక్ష్మణ్ కుమార్ లకు రాష్ట్ర మంత్రివర్గంలో చోటు కల్పించినందుకు ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు, సీనియర్ కాంగ్రెస్ నేతలకు నీలారపు రజిత కృతజ్ఞతలు తెలిపారు.

## మా అనాథ వృద్ధాశ్రమంలో వృద్ధులకు అల్పాహారం వితరణ




**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూలై 12 :** ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల బొప్పాపూర్ నివాస స్తురాలు,గంభీరావు పేట మండలంలోని సముద్ర లింగాపూర్ లో అంగన్వాడీ టీచర్ గా పనిచేస్తూ గత ఏడాది జూలై 12 న కాసు శశిరేఖ మరణించి నేటికి ఏడాది అవుతున్న సందర్భంగా గంభీరావుపేట లో వుంటున్న శశిరేఖ కూతురు కుటుంబ సభ్యులు గంభీరావుపేటలో ను మా అభాగ్యుల వృద్ధాశ్రమంలో ఆశ్రయం పొందుతున్న వారికి ఉదయం అల్పాహారం వితరణ చేశారు. ఉదయం ఆశ్రమానికి చేరుకున్న శశిరేఖ కూతురు అల్లుడు, మనుమడు,మనుమరాలు వృద్ధులకు ప్రత్యేకంగా ప్యాక్ చేయించిన అల్పాహారం ప్యాకెట్లను అందించి ఆమె ఆత్మకు శాంతి కలగాలని కోరుకున్నారు.

## జిల్లా కార్యవర్గ సభ్యులను ఘన సన్మానం



**చురకలు ప్రతినిధి, మెట్ పల్లి , జూలై 12 :** టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు నివాసంలో టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జగిత్యాల జిల్లా కార్యవర్గంలో పట్టణానికి చెంది న మెట్పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా సభ్యులు భాశెట్టి హరీష్, సాజిద్ పాషాలు ఏకగ్రీవంగా ఎన్నిక కాగా మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబోద్దీన్ పాషా,రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి అందె మారుతీ,తోగిటి నాగరాజు,శ్రీరాముల శ్రీనివాస్ ముద్దం ప్రశాంత్,కోరే రాజ్ కుమార్ తదితరులు ఉన్నారు.

# ముస్లిం షాదిఖానా నిర్మాణానికి నిధులు మంజూరు చేపిస్తాను

**-నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ వి ప్రణయ్ బాబు ముస్లింలకు హామీ**



**చురకలు విలేఖరి,హుజురాబాద్, జూలై,12 :** హుజురాబాద్ పట్టణంలోని ముస్లింల షాది ఖానా పూర్తిస్థాయిలో నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేయాలని హుజురాబాద్ జమే మస్జిద్ ఈద్గా కబ్రిస్తాన్ మేనేజ్మెంట్ కమిటీ అధ్యక్షులు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ మజీద్ కమిటీ నాయకులు మహమ్మద్ హబీబ్ మహమ్మద్ యాసిన్ ఖాన్ మొహమ్మద్ అంజత్ మహమ్మద్ హర్షిత్ మహమ్మద్ ఇర్ఫాన్ బాబా ఆధ్వర్యంలో శనివారం రోజు ఉదయం ముస్లింల షాదీఖానా కు సందర్శించిన హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వి ప్రణయ్ బాబు మాట్లాడుతూ షాది ఖానాకు అవసరమున్న అన్ని రకాల షాది ఖానా చుట్టూ ప్రహరీ గోడ కాంపౌండ్ డైనింగ్ హాల్ త్రాగునీటి కొరకు బోర్వెల్ మరియు వాటర్ ట్యాంక్ వాటర్ హౌస్ దానికి పైప్ లైన్ నల్లాలు మూత్రశాలలు వంటలు చేయడానికి షెడ్ మరియు షాది ఖానా లో లైట్ దీపాలు ఫ్రాన్స్ పెళ్లికూతురు పెళ్లి కొడుకు డ్రెస్సింగ్ రూమ్ వేరువేరుగా నిర్మాణం చేయుటకు మరియు ముస్లిం షాది ఖానా అవరణం లో ఉన్న భూమిని లెవలింగ్ ఇతర అన్ని రకాల పనులను చేపట్టాలని హుజురాబాద్ జామే మస్జిద్ ఈద్గా కబ్రిస్తాన్ మేనేజ్మెంట్ కమిటీ అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వి ప్రణయ్ బాబు దృష్టికి అన్ని రకాల సమస్యలను తీసుకొని రావటం జరిగింది.ముస్లింల షాది ఖానా కొరకు లెటర్ నెంబర్ ఈ వన్ బై టు ఎయిట్ ఫైవ్ ఎయిట్ బై 99 తేదీ 23 3 2 0 0 1 తేదీ రోజు కరీంనగర్ జిల్లా కలెక్టర్ ఎస్సార్ ఎస్పీ కెనాల్ ప్రక్కన సర్వేనెంబర్ 242/2 బై 2 లో 20 గుంటల ప్రభుత్వ స్థలాన్ని ముస్లింల షాదీఖానా కొరకు కేటాయించటం జరిగిందని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ తెలియజేశారు ఈ సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ వి ప్రణయ బాబు మాట్లాడుతూ ముస్లింల షాది ఖానా నిర్మాణం కొరకు నా వంతు నేను ముఖ్యమంత్రి తో మరియు మంత్రులతో మాట్లాడి ముస్లింల షాదీఖానా నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు ఈ సందర్భంగా వి ప్రణయ బాబు మొట్టమొదటిసారి ముస్లింల షాదీ ఖానాకు స్థలము వద్ద సందర్శించినందుకు హుజురాబాద్ ముస్లిం ప్రజల పక్షాన ఆయనకు శాలువాతో పుష్పగుచ్చం భారీ ఎత్తున సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ హుజురాబాద్ జామి మస్జిద్ ఈద్గా ఖబరస్థాన్ మేనేజ్మెంట్ కమిటీ తరఫున ఒక రిప్రజెంటేషన్ అందించడం జరిగిందని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ తెలియజేశారు ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ కాంగ్రెస్ పార్టీ నాయకులు మొహమ్మద్ అఫ్సర్ మహమ్మద్ ఖాలీద్ మహమ్మద్ అలీమ్ మహమ్మద్ తౌఫిక్ మహమ్మద్ ఇమ్రాన్ మహమ్మద్ ముఖీద్ షాది ఖానా కమిటీ అధ్యక్షులు మొహమ్మద్సలీం మహమ్మద్ నవాబ్ పాషా మహమ్మద్ ఇర్ఫాన్ మక్కా మసీద్ అధ్యక్షులు సయ్యద్ అబ్దుల్ అజీమ్ మహమ్మద్ ఫయాజ్ ఇమాములు మిర్జా ఇమ్రాన్ బేగ్ మహమ్మద్ నయీమ్ మహమ్మద్ సోయల్ మహమ్మద్ అబ్దుల్ ఫహీమ్ ముస్లిం మైనార్టీ నాయకులు మహమ్మద్ ఉల్ఫాత్ మహమ్మద్ భాష మియా మొహమ్మద్ అజ్జు మహమ్మద్ చాంద్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మహమ్మద్ సాదిక్ సొల్లు బాబు శంకర్ మేకల తిరుపతి శ్రీ బాబు కిరణ్ రెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు,

# స్వర్ణకారులకు ప్రభుత్వం చేయూత అందించాలి



చురకను ప్రతినిధి కమాన్ పూర్ జూలై 12 : కార్పొరేట్ జ్యూవెలరీ దుకాణాల వల్ల ఉపాధి కోల్పోయి ఎందరో స్వర్ణకారులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, స్వర్ణకారులకు రాష్ట్ర ప్రభుత్వం చేయూత ఇవ్వాలని జిల్లా స్వర్ణకార సంఘం నాయకులు కోరారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో శనివారం స్వర్ణకారుల సంఘం సమావేశం నిర్వహించారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుతో చేతి వృత్తులకు మళ్లీ మంచి రోజులు వస్తాయని భావించి తెలంగాణ ఉద్యమంలో ముఖ్య భూమిక పోషించిన విశ్వబ్రాహ్మణ స్వర్ణకారులకు రాష్ట్ర ఏర్పాటు తర్వాత కూడా ఇంకా అన్యాయం జరుగుతూనే ఉందని, స్వర్ణకారుల మనుగడను దెబ్బతీసే విధంగా కార్పొరేట్ తరహాలో నూతనంగా జువెల్లరీ షోరూంలు విరివిగా ఏర్పడుతిన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కులవత్తులనే నమ్ముకొని ఆధారపడిన స్వర్ణకార కుటుంబాలు పనులు కరువై రోడ్డున పడే పరిస్థితి ఏర్పడిందన్నారు. బంగారం పనులు తక్కువ అవ్వడం మూలంగా గత ఆరు నెలల కాలంలో అనేక కుటుంబాలు హాత్మహత్యలకు పాల్పడిన సంఘటనలు చోటుచేసుకున్నాయని వాపోయారు. ప్రభుత్వం వద్ద పెండింగ్ 5 మెన్ కమిటీ రిపోర్టులను యధాతందగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. తమిళనాడు రాష్ట్రంలో ఉన్న విధంగా మన రాష్ట్రంలో కూడా వెంటనే స్వర్ణకార వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేయాలేని, జీఓ 272 ప్రతిష్టంగా అమలు చేసి అందులో గల లోపాలను సవరించి స్వర్ణకారులపై జరుగుచున్న పోలీస్ వేధింపులను అరికట్టాలని కోరారు. సమావేశంలో పలు సమస్యలపై చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్వర్ణకారులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్వర్ణకార సంఘం జిల్లా అధ్యక్షులు రంగు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి శ్రీరామోజు రాజు, ముఖ్య సలహాదారు కందుకూరి పెద్దన్న ప్రకాష్ రావు, కోశాధికారి కనపర్తి భాస్కర చారి, నాయకులు కొండపర్తి నరహరి, కట్ట నగేష్ కుమార్, కట్ట. శ్రీధరా చారి, బొజ్జం పురుషోత్తం, పూసాల చంద్రశేఖర్, పూసాల బాలాజీ,సిరికొండ నాగన్న, దేవరకొండ నాగేష్, మోదపురం విజయ్, ఉప్పల రామ్మూర్తి, బొజ్జం రవీందర్ చారి, శ్రీరామోజు జగదీశ్వర్ చారి, కట్ట శ్రీనివాస్, బెజ్జంకి శ్రీనివాస్, కందుకూరి రామ్మూర్తి, కొండపర్తి బ్రహ్మం, తదితులు పాల్గొన్నారు. అనంతరం విశ్వ బ్రాహ్మణ వివాహ పరిచయ వేదిక పోస్టర్లు విడుదల చేశారు.

# అమ్మ కళ్ళు సజీవం

**- మరణించినా.. ఇద్దరికి చూపునిచ్చిన అమ్మ**

**- అనారోగ్యంతో చికిత్స పొందుతూ మృతి**

**- నేత్రదానం చేసిన కుటుంబం**

**- అభినందించిన సదాశయ ఫౌండేషన్, లయన్స్ క్లబ్ ప్రతినిధులు**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూలై 12 :** అనారోగ్య సమస్యలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన బింగి లక్ష్మి(92) అనే వృద్ధురాలు, మరో ఇద్దరు అంధులకు వెలుగులను ప్రసాదించారు. తల్లి మరణించినా.. ఆమె చూపును మాత్రం కుటుంబ సభ్యులు సజీవంగా ఉంచి స్ఫూర్తిగా నిలిచారు.గోదావరిఖని జవహర్ నగర్ కు చెందిన బింగి లక్ష్మి ఇటీవల అనారోగ్యంకు గురయ్యారు. హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో అడ్మిట్ చేయగా, చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందింది. మృతురాలి నేత్రాలను దానం చేస్తే ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించవచ్చని వారి దగ్గరి బంధువు రిటైర్డ్ ఎస్సై శారద అవగాహన కల్పించారు. స్పందించిన మృతురాలి పెద్ద కొడుకు, కోడలు రిటైర్డ్ సింగరేణి ఉద్యోగి రాజేశం – భారతి, ఓడిశా లోని నైనీ బ్లాక్ లో ప్రాజెక్ట్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్న రెండవ కొడుకు, కోడలు మాధవరావు – శారద, కూతురు సరస్వతి మృతురాలి నేత్రాలను దానం చేయడానికి అంగీకారం తెలిపారు. దీంతో శనివారం గోదావరిఖనిలోని వారి నివాసంలో ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ ప్రదీప్ నాయక్ సహకారంతో, మృతురాలి నేత్రాలను సేకరించి హైదరాబాదుకు తరలించారు. అనంతరం కుటుంబ సభ్యులకు అభినందన పత్రాన్ని ఫౌండేషన్ ప్రచార కార్యదర్శి వాసు అందజేశారు. విషాదంలో కూడా తల్లి నేత్రాలను దానం చేసిన కుటుంబం సభ్యులను సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, గౌరవ అధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి, ముఖ్య సలహాదారులు నూక రమేష్, కార్యదర్శి భీష్మాచారి, ప్రచార కార్యదర్శి కే.ఎస్.వాసు, పట్టణ కార్యదర్శి బోళ్ల చంద్రశేఖర్, లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షులు పి.మల్లికార్జున్, అధ్యక్షులు ఎల్లప్ప, కార్యదర్శి సారయ్య, కోశాధికారి రాజేందర్ అభినందించారు. లక్ష్మి మృతి పట్ల వారు ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించారు.

## ప్రపంచ పేపర్ బ్యాగ్ దినోత్సవం



**చురకలు విలేకరి, ధర్మపురి, జులై 12 :** ధర్మపురి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా శనివారం ప్రపంచ పేపర్ బ్యాగ్ దినోత్సవం సందర్భంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జ్యూట్ బ్యాగుల పంపిణీ చేశారు. కార్యక్రమంలో ధర్మపురి లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మామిడాల రవీందర్, సెక్రటరీ సర్జారావు, కోశాధికారి పప్పుల శ్రీనివాస్ జోనల్ చైర్ పర్సన్ పిన్న శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ వొజ్జల మోహన్, కట్ట శ్రీహరి, రంగా హరినాథ్ ఎల్ సి ఎఫ్ కోఆర్డినేటర్ రాపర్తి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఆమోదం పట్ల కాంగ్రెస్ పార్టీ సంబరాలు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జూలై 12 :** తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల లో 42 శాతం బీసీ రిజర్వేషన్లు కల్పిస్తూ ఆర్డినెన్స్ జారీ చేయడానికి రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలపడం పట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మటి నరసయ్య, బీసీ నాయకులు బండారి బాల్రెడ్డి, అనవేని రవి యాదవ్,నందీ కిషన్ లు హర్షం వ్యక్తం చేశారు.ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని పాత బస్టాండ్ లో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పొన్నం ప్రభాకర్ గౌడ్ పిసిసి అధ్యక్షులు మహేష్ గౌడు ల పోటోలతో కూడిన ఫ్లెక్సీ ని ఏర్పాటు చేసి టపాసులు పేల్చి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ కేబినెట్ సమావేశంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికల కు వెళతామని ప్రభుత్వం ప్రకటించడం పట్ల వారు కృతజ్ఞతలు తెలిపారు,ఇందుకోసం 2018లో తెచ్చిన చట్టాన్ని సవరించాలని దేశంలో నే కుల గణన చేపట్టి విజయవంతం చేసుకొని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ రేవంత్ రెడ్డి సర్కార్ పలువురికి ఆదర్శంగా నిలిచిందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు సాహెబ్ జిల్లా కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు మర్రి శ్రీనివాసరెడ్డి డైరెక్టర్లు శెట్టి పెల్లి బాలయ్య. సుడిద రాజేందర్. మెండే శ్రీనివాస్ యాదవ్, జి లక్ష్మారెడ్డి. మర్రి నారాయణారెడ్డి. తిరుపతి రెడ్డి పట్టణ అధ్యక్షులు చెన్ని బాబు, మాజీ సర్పంచ్ లు రవిందర్ గుప్తా, నాయకులు బానోత్ రాజు నాయక్ సంతోష్ గౌడ్. సీనియర్ నాయకులు పందిర్ల లింగం గౌడ్. గిరిధర్ రెడ్డి , బండారి బాల్రెడ్డి, నంది కిషన్ , రోడ్డ రామచంద్రం.గుర్రపు రాములు , సంతోష్ గౌడ్. . పందిర్ల శ్రీనివాస్, రఫిక్ ఎడ్ల రాజ్ కుమార్ ఎల్లయ్య. దండు శ్రీనివాస్. తిరుపతి ,దేవేందర్, పందిర్ల సుధాకర్ గౌడ్, సురేష్. రాజన్న. ఉప్పుల రవి, రామ్ సింగ్ వివిధ గ్రామ శాఖల అధ్యక్షులు సోషల్ మీడియా ప్రతినిధి ఇలియాస్ బాబా. నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా హజ్రత్ షేర్ అలిబాబా 62వ ఉర్సు ఉత్సవాలు

**-ఘనంగా సందల్ మహెూత్సవం.. ప్రత్యేక ప్రార్థనలు**
**-సందల్, చాదర్ సమర్పించిన దివంగత హజీరాబి వారసులు**



**తిమ్మాపూర్, జూలై 12 :** అలుగునూర్ పరిధిలోని కరీంనగర్ శివారు కేబుల్ బ్రిడ్జి పక్కనే గల హజరత్ షేర్ అలీ బాబా రహ్మాతుల్లా అలైహి 62వ ఉర్సు ఉత్సవాలు శనివారం ఘనంగా నిర్వహించారు. రాత్రి నగరంలో షాసాహబ్ మొహాళ్ల నుండి స్థానిక ముస్లింలు, దర్గాహ్ వ్యవస్థాపకురాలు దివంగత హజ్రత్ హజీరాబి, కుమారుడు హసన్ వారసుడైన అబ్దుల్ వసీం బారీ, ఫైజ్ ఖాన్ ఆధ్వర్యంలో ర్యాలీగా సందల్ గ్రంథ లేపనంతో పాటు ప్రత్యేక చాదర్ ను తీసుకెళ్లి హజ్రత్ షేర్ అలిబాబా రహ్మాతుల్లా అలైహి సమాధికి సందల్ పూసి, చాదర్ సమర్పించారు. అనంతరం దర్గాహ్ లో ఎంఐఎం నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్, సున్నీ మర్కజీ మిలాద్ కమిటీ అధ్యక్షుడు హాఫిజ్ సయ్యద్ మొయిజుద్దీన్ ఖాద్రి యూసుఫ్, మౌలాన అలీముద్దీన్ నిజామి, జామ మస్జిద్ అధ్యక్షుడు సయ్యద్ రియజోద్దీన్ ఖాద్రి, మౌలాన ఖయుమ్ జియాయి, సర్వే డిపార్ట్మెంట్ డిప్యూటీ ఇన్స్పెక్టర్ మొయిజ్, ఫహీం, వాజిద్, యూసుఫ్, ఉమర్, అమాన్, జమాల్, అర్మాన్, ఉస్మాన్, అలీం, ఫైజ్ లు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. సయ్యద్ జకీయుద్దీన్ నదీమ్, సయ్యద్ నయీముద్దీన్ ఆధ్వర్యంలో బిర్యానీతో 2000 మంది ఉర్సుకు వచ్చిన భక్తులకు అన్నదానం చేశారు. కరీంనగర్, మానకొండూర్, నుస్తులపూర్, ఎల్ఎండి కాలనీ, చింతకుంట ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున భక్తులు దర్గాహ్ ఉర్సు ఉత్సవాలకు పోటెత్తారు. ఈ సందర్భంగా ఎంఐఎం పార్టీ నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ తో పాటు తిమ్మాపూర్ సిఐ గడ్డం సదన్ కుమార్ కు, తిమ్మాపూర్ ఎస్సై శ్రీకాంత్ లకు దర్గా కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. తిమ్మాపూర్ పోలీసులు, కరీంనగర్ ట్రాఫిక్ పోలీసులు బందోబస్తును ఏర్పాటు చేశారు.



# అందరినీ ఆకట్టుకున్న "మహిళల గోరింటాకు వేడుక"

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూలై 12 :**
గోదావరిఖని పట్టణంలోని దుర్గా నగర్ కాలనీకి చెందిన మహిళలు నిర్వహించిన గోరింటాకు వేడుక అందరిని ఆకట్టుకుంది. మహిళలు ఎంతో ఇష్టంగా నిర్వహించుకునే గోరింటాకు వేడుక సంబరం ఇక్కడ ఒక స్పెషల్ అట్రాక్షన్ గా నిలిచింది. గోరింటాకు వేడుక సందర్భంగా గార్డెన్ సుందరంగా ముస్తాబ్ చేశారు.నారీమణులు ప్రతి సంవత్సరం ఆషాడ మాసం సందర్భంగా ఎంతో సాంప్రదాయ రీతిలో నిర్వహించుకునే ఈ వేడుక కోసం పట్టణంలోని ఆర్కే గార్డెన్ వేదిక అయింది.అమ్మవారికి మహిళలంతా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ తర్వాత మహిళలంతా ఒకరికొకరు అరచేతిలో గోరింటాకు పెట్టుకొని ఆ సంబరాన్ని ఎంతో ఉత్సాహంగా నిర్వహించుకున్నారు. వందలాదిమంది దుర్గా నగర్ కు చెందిన మహిళలంతా ఒక వద్దకు చేరి సంబరాన్ని ఎంతో ఉత్సాహంగా జరుపుకున్నారు. గోరింటాకు పెట్టుకోవడం వల్ల మంచి ఆరోగ్యం, సౌభాగ్యవతిగా వర్ధిల్లుతామని పూర్వం నుండి మనకు ఒక నమ్మకం. అలాంటి సాంప్రదాయ పద్ధతులను ఇప్పటికి కూడా మహిళలు ఆచారాలు తప్పకుండా గోరింటాకు పెట్టుకోవడం ఒక వేడుకల,సంబరంగా జరుపుకోవడం అందర్నీ ఆకర్షించింది.నిజానికి గోరింటాకు పెట్టుకోవడం కూడా ఒక ఆక్యుపంక్చర్ వైద్యంలో పనిచేస్తుంది. మారుతున్న కల్చర్‌లో కూడా ఇంకా గోరింటాకు వేడుకలను గుర్తుపెట్టుకుని అట్టహాసంగా సంబరం జరుపుకోవడం నిజంగా సంతోషకరమైన విషయం. వేడుక సందర్భంగా మహిళలు ఆటపాటలతో ఎంజాయ్ చేశారు. అనంతరం కాలనీవాసులు కుటుంబ సభ్యులతో కలిసి సహపంక్తి భోజనం నిర్వహించారు. దుర్గా నగర్ కాలనీ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో కాలనీ అధ్యక్షులు తూముల రాజేశ్వర్ రావు, కమిటీ సభ్యులు జక్కుల నారాయణ పి.ఎస్.అమరేందర్, పోకల ఆంజనేయులు బాలసాని స్వామి గౌడ్, మహిళ సభ్యులు తూముల రమాదేవి, జక్కుల ఈశ్వరి,పి.ఎస్. రేఖ బాలసాని పద్మ తోపాటు వందలాదిమంది మహిళలు పాల్గొన్నారు.



# తల్లి బిడ్డల ఆరోగ్యం మన అందరి బాధ్యత

**- జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కాళిందిని**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూలై 12 :** తల్లి బిడ్డల ఆరోగ్యం మన అందరి బాధ్యతగా గుర్తించాలని డిఆర్డిఓ అధికారి కాళిందిని అన్నారు. శనివారం ఇందిరా మహిళా శక్తి సంబురాలల్లో భాగంగా పెద్దపల్లి మండలంలోని పెద్దకల్వల గ్రామంలో గల అంగన్వాడీ సెంటర్ ను సందర్శించారు. అంగన్వాడీ సెంటర్ ద్వారా అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు.గర్భిణులు తీసుకోవాల్సిన జాగ్రతల గురించి సభ్యులందరు హెల్త్ ఇన్సూరెన్స్ చేయించుకోవాలని ఎవరికైనా ఏదైనా ఆరోగ్య సమస్యలు వస్తే హెల్త్ ఇన్సూరెన్స్ వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు, ప్రభుత్వం ద్వారా అంగన్వాడీ సెంటర్లు అందించే పౌష్టికహర, ఆరోగ్య సేవలను సభ్యులకు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఏపీయం అంగన్వాడీ టీచర్స్, సెర్ప్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇందిరమ్మ నమూనా గృహం ప్రారంభం



**-వీర్నపల్లిలో పలు పనుల పరిశీలించిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**చురకలు ప్రతినిధి,ఎల్లారెడ్డిపేట జులై 12 :** వీర్నపల్లి మండల కేంద్రం లో గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో నిర్మించిన ఇందిరమ్మ నమూనా గృహాన్ని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా శనివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా వీర్నపల్లి మండల కేంద్రంలో చేపడుతున్న రహదారి పనుల పరిశీలించారు .అనంతరం రంగంపేట గ్రామ శివారు లోని జంపన్న వాగును సందర్శించి, పూడిక తీసి, నీరు నిలువుండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈజీఎస్ లో భాగంగా అభివృద్ధి చేసి, మౌలిక సదుపాయాలు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు.అందుబాటులో ఉన్న మైదానాన్ని అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు.కార్యక్రమంలో కేకే మహేందర్ రెడ్డి, ఎస్పీ మహేష్ బి గితే, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాములు నాయక్, సెస్ డైరెక్టర్ మల్లేశం యాదవ్, తహశీల్దార్ ముక్తార్ పాషా, మండల ప్రత్యేక అధికారి జిల్లా యువజన క్రీడల అధికారి రాందాస్, ఎంపీడీవో వాజిద్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూత శ్రీనివాస్ గౌడ్ సద్ది లక్ష్మారెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.



## ఇసుక ట్రాక్టర్ల

# యజమానుల బైండోవర్



**చురకలు ప్రతినిధి కరీంనగర్ జూలై 12 :** గొల్లపల్లి గ్రామా శివారు లోని వాగు నుండి ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా తమ ట్రాక్టర్స్ నందు ఇసుక రవాణా చేస్తున్న 1. ఏలవేణి అనిల్ తండ్రి నర్సయ్య , 30 సం,,లు , ముదిరాజ్, వృత్తి :- ఓనర్ కమ్ డ్రైవర్ అఫ్ ట్రాక్టర్ మరియు ట్రైలర్ నెంబర్ TS-26-F-7448/TS-02-UC–2951 నివాసం గొల్లపల్లి గ్రామం, సుల్తానాబాద్ మండలం, మరియు బోనగిరి శ్రీధర్ తండ్రి కనుకయ్య , 31 సం,,లు , ముదిరాజ్ వృత్తి :- ఓనర్ కమ్ డ్రైవర్ అఫ్ ట్రాక్టర్ మరియు ట్రైలర్ నెంబర్ AP-15-BD-5831/TS-22-T–3719 నివాసం గొల్లపల్లి గ్రామం, సుల్తానా బాద్ మండలం, అనువారాలను పట్టుకొని కేసు నమోదు చేసి తదుపరి చర్య నిమిత్తం కోర్ట్ కు పంపనైనది మరియు గతంలో ఇసుక అక్రమ రవాణా చేస్తున్న కోటగిరి శ్రీనివాస్ గౌడ్ తండ్రి అంజయ్య వయస్సు 35 సం,,లు , కులం గౌడ్ నివాసం చేగూర్తి గ్రామం అనునతడిని గౌరవ తహసీల్దార్ ముందు హాజరు పరిచి మరొకసారి చట్ట వ్యతిరేక చర్య చేపట్టితే ఒక లక్ష రూపాయలు జరిమానా లేదా 6 నెలల జైలు శిక్ష విధించేట్లుగా పూచికత్తు పై బైండ్ ఓవర్ చేయడం జరిగింది.